## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 193 | volume: 1, Issue: 193 | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## పరీక్షలకే కాదు దేశ భవిష్యత్తుకూ యువత ఆలోచన



**న్యూఢిల్లీ:** 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని అన్నారు. 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలనే విద్యార్థుల ఆలోచనలను ఆయన అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల పౌరుల్లో కనిపించే క్రమశిక్షణను ప్రతి భారతీయుడు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం లాంటి చిన్న అలవాట్లు దేశానికి ఎంత మేలు చేస్తాయో విద్యార్థులకు వివరించారు. దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి బాధ్యతాయుత ప్రవర్తన పాటిస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించాలన్నారు. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత్ నిర్మాణానికి పునాదులవుతాయని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి సాధారణ చర్యలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. స్ఫూర్తి, ప్రేరణలు విజయానికి అదనపు అంశాలే కానీ, నిజమైన పునాది మాత్రం క్రమశిక్షణేనని స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషమని తెలిపారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించడమే కాకుండా దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మోదీ పేర్కొన్నారు.

## రెండు స్థానాల నుంచి బరిలోకి విజయ్



**చెన్నై:** నటుడు, తమిళగ వెట్రి కజగం అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రానున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నారని సమాచారం. పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం కల్పించడమే ఈ వ్యూహం లక్ష్యమని టీవీకే నేతలు చెబుతున్నారు. పట్టణ ఓటర్లు, తొలిసారి ఓటు వేయనున్న యువత ఎక్కువగా ఉన్న విరుగంబాక్కం నియోజకవర్గం విజయ్‌కు అనుకూలంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేయడం ద్వారా పార్టీ చెన్నైకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్న సంకేతాన్ని ఇవ్వాలని భావిస్తున్నారు. వెలచ్చేరి, విక్రవాండి, నాగపట్టణం వంటి నియోజకవర్గాలను కూడా పరిశీలించినప్పటికీ, ఓటర్లతో ఉన్న పరిచయం, క్షేత్రస్థాయిలో పార్టీ సన్నద్ధతను బట్టి చివరకు విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇది విజయ్ తొలి ఎన్నిక కావడం, అధికార డీఎంకే బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలను పెంచుకునేందుకు తీసుకున్న జాగ్రత్త నిర్ణయంగా పార్టీ వర్గాలు వివరిస్తున్నాయి. ప్రస్తుతం విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలకు డీఎంకే ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ రెండు చోట్లా పోటీ ఆసక్తికరంగా మారనుంది. త్వరలోనే విజయ్ తన ప్రచార వ్యూహాలను అధికారికంగా ప్రకటించి, బహిరంగ సభలు, రాష్ట్రవ్యాప్త పర్యటనలను ముమ్మరం చేసే అవకాశం ఉందని టీవీకే వర్గాలు చెబుతున్నాయి.

## చెన్నై విమానాశ్రయంలో రూ.55.9 లక్షల అక్రమ నగదు పట్టివేత



**చెన్నై:** చెన్నై విమానాశ్రయంలో అప్రమత్తత, వృత్తిపరమైన నిఘా, సమర్థవంతమైన స్క్రీనింగ్ ద్వారా ప్రకటించని భారత కరెన్సీని సీఐఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. ఫిబ్రవరి 7న వరణాసికి ప్రయాణించేందుకు సిద్ధమైన ముగ్గురు ప్రయాణికుల హ్యాండ్‌బ్యాగేజీలో రూ. 55 లక్షల 90 వేల నగదు బయటపడింది. ఈ విషయాన్ని వెంటనే ఆదాయపన్ను అధికారులకు తెలియజేశారు. అధికార సంస్థలతో సమన్వయంతో చర్యలు చేపట్టి, పట్టుబడిన నగదితో సహా ప్రయాణికులను తదుపరి విచారణ కోసం ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది పీఈఎస్‌సీ స్క్రీనింగ్‌లో అప్రమత్తత చూపడం వల్లే అక్రమ నగదు వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. విమానాశ్రయ భద్రత, అక్రమ రవాణా నియంత్రణలో కఠిన చర్యలతో పాటు నిష్కళంకత, వృత్తిపరమైన నిబద్ధతతో విధులు నిర్వర్తించడమే తమ లక్ష్యమని సీఐఎస్ఎఫ్ వెల్లడించింది. దేశ భద్రత, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రైవేట్ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం



**లక్నో:** ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఐసీయూలో చికిత్స పొందుతున్న నవజాత శిశువు తీవ్ర కాలిన గాయాలతో మృతి చెందిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో కలకలం రేపింది. ఈ విషాద ఘటన కాన్పూర్ జిల్లా లోని బీతూర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. బీతూర్‌లో ఉన్న రాజా నర్సింగ్ హోమ్లో ఓ మహిళ ఆడబిడ్డను ప్రసవించగా, పుట్టిన వెంటనే ఆ శిశువును నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు. ఆదివారం సాయంత్రం ఆసుపత్రిలోని ఎన్ఐసీయూ వార్డులో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. మంటల కారణంగా నవజాత శిశువుకు ముఖం, ఛాతీ, పొట్ట భాగాల్లో తీవ్రమైన కాలిన గాయాలు అయ్యాయి. వెంటనే శిశువును కాకాడియో ప్రాంతంలోని ప్రైవేట్ పిల్లల నర్సింగ్ హోమ్‌కు తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యంలోనే ఆడబిడ్డ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో శిశువు కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన వారు, హాస్పిటల్ నిర్లక్ష్యమే బిడ్డ మృతికి కారణమని ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో జరిగిన లోపాలపై విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

## కరీంనగర్ రాజకీయాల్లో పరస్పర ఒప్పందాలు



**కరీంనగర్:** కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వీరి రాజకీయ తీరుతోనే కరీంనగర్ జిల్లా అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో రూ. 100 కోట్ల డీల్ చేసుకుందంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర ఒప్పందానికి వచ్చాయని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఈ రెండు పార్టీల అవగాహనతోనే అభ్యర్థుల ఎంపిక జరిగిందని పేర్కొన్నారు. బండి సంజయ్, గంగుల కమలాకర్ రాజకీయ చర్యల వల్ల జిల్లా పరిపాలనపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని అన్నారు. గత పదేళ్ల పాలనలో కరీంనగర్ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని మంత్రి విమర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, వాస్తవంగా జిల్లాకు తగిన న్యాయం జరగలేదని చెప్పారు. అవినీతి, కుమ్మక్కు రాజకీయాలే జిల్లాను వెనక్కి నెట్టాయని ఆరోపించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని కొండగట్టు, వేములవాడ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కరీంనగర్‌కు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

## కొత్తగూడెం నా సొంతగడ్డ అభివృద్ధి బాధ్యత నాదే



**భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం తన సొంతగడ్డ అని, ఈ కార్పొరేషన్‌ను నందనవనంగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత తనదేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షం సీపీఎం అభ్యర్థులకు మద్దతుగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని త్రీటౌన్ సర్కిల్, రామవరం ప్రాంతాల్లో జరిగిన కార్నర్ మీటింగ్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, స్థానిక నేతలు, అభ్యర్థులు పాల్గొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌ను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కార్పొరేషన్‌లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కిన్నెరసాని నీళ్లను శుద్ధి చేసి, 24 గంటల పాటు సరఫరా చేసే విధంగా త్వరలో ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని స్పష్టం చేశారు. కొత్తగూడెం ప్రజలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 60 డివిజన్లలో పోటీ ఈ అంశాన్ని నిన్న జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించారని గుర్తుచేశారు. ప్రభుత్వాసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు, చిట్టి రామారావు వంటి ప్రాంతాల్లో పోడు భూముల సమస్యల పరిష్కారం, రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, విద్యుత్ తీగల తొలగింపు వంటి మౌలిక సదుపాయాలన్నింటినీ ప్రజా ప్రభుత్వం పూర్తిగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ అభివృద్ధి బాధ్యత తనదేనని, ప్రజల చల్లని దీవెనలతో మూడు రంగుల జెండా కొత్తగూడెంలో ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు




**–ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 9**విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కూకట్ పల్లి పి.యన్.యం. ఉన్నత పాఠశాలలోహౌజరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌హౌపోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు పాల్గొని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, ఛాంపియన్లుగా నిలిచిన 6గురు విద్యార్థులు జాతీయ స్థాయికి అర్హత సాధించారు. పాఠశాలకు చెందినహౌవిద్యార్థులు అబాకస్ వేదిక్ మ్యాథ్స్ లో రాష్ట్ర స్థాయి ప్రథమ టాపర్లుగా యస్. అధిత్య (జూనియర్ లెవెల్ 4), వి. సాధ్వి (సీనియర్ లెవెల్ 5 ) లో బి. లక్ష్మి ప్రసన్న (వాల్యూమ్ 2) నిలిచి ఛాంపియన్ షిప్ సాధించగా ద్వితీయ టాపర్లుగా బి. ప్రహర్ష (జూనియర్ లెవెల్ 2) కె. రుగ్వేద (సీనియర్ లెవెల్ 2) జి. అద్వైత్ రెడ్డి (వాల్యూమ్ 6) బెస్ట్ పర్ఫార్మర్ గా తృతీయ స్థానంలో యన్. కార్తీక (విజివలైజేషన్), కె. రోహిత్ (వాల్యూమ్ 4)లు జీనియస్ గా నిలచి విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ యం.సతీష్ బాబు, సీఈఓ యం. హరిచరణ్ లు విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందించారు.తదనంతరం మాట్లాడుతూ అబాకస్ వేదిక్ మ్యాథ్స్ లు విద్యార్థులకు గణిత నైపుణ్యాలను వృద్ధి పరుస్తూ, సృజనాత్మకతను పెంపొందించి, వేగంగా గణిత సమస్యలను సాధించుటకు తోడ్పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ వెంకటాపురం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు హామీ



**–కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి సబిత అనిల్ కిషోర్ వినతి...**

**–సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 9 మన వార్త :** ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ తో పాటు ఇతర ప్రాంతాలలో ఇప్పటివరకు పూర్తికాని అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు, తమ డివిజన్లలో రోడ్లు డ్రైనేజీ సిసి రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల పనులు నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు ఈ సందర్భంగా కమిషనర్ కార్పొరేటర్లు వినతులను సానుకూలంగా పరిశీలిస్తూ పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చా రు అందుతా అధికారంతో సమన్యాయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని సూచించినట్లు సమాచారం కమిషనర్ ఇచ్చిన హామీతో అల్వాల్ వెంకటాపురం డివిజన్ ప్రజలు ఊరట చెందారు.త్వరలోనే పనులు పూర్తి అవుతాయని శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కే.హైమవతి...




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి** ఫిబ్రవరి11వతేదీనాజరుగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది నిర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కే.హైమవతి.సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులుఆయేషా మస్రత్ ఖానం, సమక్షంలో జిల్లాలో ఎన్నికలు జరగనున్న చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అదర్ పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్లైన్ లో కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 147 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 240 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీకి 246 మంది సిబ్బందిని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 436 మంది సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది. ఎలక్షన్ విభాగం అధికారులు, ఈడియం ఆనంద్ టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీరు వేసే ఓటు మధిర భవిష్యత్తు తలరాతలే మారుతాయి



**మధిర, ఫిబ్రవరి9( మన వార్త ):** మీరు వేసే ఓటు వల్ల మధిర భవిష్యత్,మన తలరాతలు మారుతాయని మధిర ప్రజలు ఆలోచించుకోవాలని కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సామినేని సుజాత అన్నారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఇల్లెందులపాడు 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సామినేని సుజాత కాంగ్రెస్,టిడిపి శ్రేణులతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రేపు జరిగే ఎన్నికలు అభివృద్దే లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా ప్రభుత్వానికి,ప్రజలను మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న ప్రతిపక్షానికి జరిగే యుద్ధంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.మీ ఇంటి ఆడబిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో 50 ఏళ్లకు సరిపడా అభివృద్ధిని చేసుకుందామన్నారు.తన ఎన్నికల గుర్తు హస్తం గుర్తు అని హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సామినేని రామనాథం,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట డేవిడ్, టిడిపి నాయకుడు గద్దల కృష్ణ,తాళ్లూరు రాధా కుమార్,ఎస్ నాగేశ్వరావు, కర్లపూడి వాసు,గుర్రం మాధవ్,సురేష్,జానీ ఇంచార్జ్ నన్నపనేని రామారావు,కిషోర్ చెరుకూరి నాగార్జున,బోడెపుడి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు సంచులతో వచ్చే వారి మాటలు నమ్మకండి



**మధిర, ఫిబ్రవరి 9( మన వార్త )** అవినీతి రహిత పాలన కేవలం కమ్యూనిస్టులు,ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులతోనే సాధ్యమవుతుందన్నారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి.బిఆర్ఎస్,సీపీఎం బలపరిచిన మడుపల్లి 7వ వార్డు సిపిఐ అభ్యర్థి ఊట్ల కొండలరావు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో పాల్గొన్న జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,నిత్యం ప్రజలతో ఉండే వారికే ప్రజా సమస్యల పై పట్టు ఉంటుందని,వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తారని,ఓట్లు అడిగేందుకు ఎన్నికల సమయంలో కొందరు డబ్బు సంచులతో వస్తుంటారని,వారు మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓట్ల కోసం వచ్చే వారు ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ కనిపించరని,సమస్యల కోసం విన్నవించుకుందామన్నా కనీసం ముఖం కూడా చూపించరన్నారు.పదువులున్నా లేకున్నా ప్రజలతో నిత్యం ఉండేది సిపిఐనే అని,సిపిఐ బలపరిచిన బిఆర్ఎస్ సీపీఎం అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. 7వ వార్డు సిపిఐ అభ్యర్థి ఊట్ల కొండలరావు ఎన్నికల గుర్తు కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



**హనుమకొండ జిల్లా (మన వార్త) ప్రతినిధి** పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు పరకాల పట్టణాభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతో సాధ్యం మోసపూరిత బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకుల మాటలను నమ్మవద్దు సోమవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకి ఓటు వేయాలని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని, గత ప్రభుత్వ పాలకుల వలనే పరకాల పట్టణం వెనుకబడిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉండే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. పట్టణంలో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు మరిన్ని వసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 వంట గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ చీరలు, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.

## దేశకార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేదర్ కోడ్ ల రద్దుకై పోరాడండి

**–పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుటకై ఉద్యమించండి...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 9** కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్తు సవరణ చట్టం – 2025, వి బి – రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సి లో 100% విదేశీ పెట్టుబడులను




అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ, తేది:09-02-2026న, సిరికొండ మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా TUCI రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతూ, కార్మికులు వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా సంపన్నుల మెప్పుకోసమే, మేలు కోసమే పని చేస్తున్నారు అన్నారు. ప్రధాని మోడీ తుగ్లక్ నిర్ణయాల వల్ల రూపాయి విలువ రోజు రోజు పడిపోయింది అన్నారు. దేశ జీడిపి క్షీణించి దేశం మొత్తం దరిద్ర రేఖకు దిగువన పడిపోయి పేదలు అన్నామో రామచంద్ర అనాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. కార్మికులు, కర్మకులు పోరాడి సాదించుకున్న హక్కులను హరించి బానిసలుగా మర్చివేస్తున్నారు అన్నారు. కాబట్టి కార్మికులు, కర్షలు, అశేష ప్రజానీకం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం అనిస్, జిల్లా నాయకులు ఎస్ కిశోర్, మండల అధ్యక్షులు కె రాజన్న, మండల నాయకులు ఎస్ శంకర్, ఎస్ బాలకిషన్,ఎం సలీమ్, జి లింగం, ఎన్ లింబాద్రి, డి సుధాకర్ ఎ కాశీరం తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల దామరకుంట యందు విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట, మర్కుక్ మండలం ,యందు నేడు స్వయం పరిపాలన దినోత్సవంఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థులు, వివిధ పాత్రలలో చాలా చక్కగా బాధ్యతలను నిర్వహిస్తూ ఎంతో ఆనందదాయకంగా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలోజిల్లావిద్యాశాఖాధికారిగా,గుర్వనీప్రణయ్ ,మండలవిద్యాధికారిగా పురం సాయికృష్ణ,ప్రధానోపాధ్యాయురాలు గా అప్పాల రసజ్ఞ, మిగతా విద్యార్థులు వివిధ అంశాలను చక్కగా బోధించి ఈ కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా ముగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అయిన ఏ.వెంకట రాములు,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి,10 వ తరగతి, క్లాస్ టీచర్ ఉపాధ్యాయులు వై వెంకట్ నరసింహ రెడ్డి , కేశవ రెడ్డి ,సుభాష్ చంద్ర, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అల్వాల్ డివిజన్‌లో 2.3 కోట్ల బాక్స్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

**–వర్షాకాల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఫిబ్రవరి 9 అల్వాల్, మన వార్త :**అల్వాల్ డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం, దినకర్ నగర్ ప్రాంతంలో చిన్న రాయుడు చెరువు సమీపంలో 2.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలు తరచూ ఎదుర్కొనే వరదలు, నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో ఈ బాక్స్ డ్రెయిన్ పనులను చేపట్టినట్లు తెలిపారు.



డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే పరిసర కాలనీల్లో నీరు నిలిచే సమస్య పూర్తిగా తొలగిపోతుందని, ప్రజలు నిశ్చింతగా జీవించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని, ఎక్కడా పనుల నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని చెప్పారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డి.ఈ. ప్రశాంతి, ఎ.ఈ. అరుణ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ మానవతావాది పురస్కారం అందుకున్న డా. నర్ల సురేష్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 9 మన వార్త:** సమాజ హితం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ కు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ మానవతావాది పురస్కారం ఘనంగా అందజేశారు.హైదరాబాద్ చెర్లపల్లి లోని సీఐఏ హాల్ లో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో,లయన్స్ క్లబ్ నాయకుడు టి. చంద్రమోహన్ నాయకత్వంలో నిర్వహించిన చంద్ర మీట్ రీగన్ కార్యక్రమంలో ఈ పురస్కార ప్రదానోత్సవం జరిగింది. సమాజానికి సేవ చేసే వ్యక్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ




సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ,ఈ పురస్కారం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అదే సమయంలో మరింత బాధ్యతను గుర్తు చేసింది. భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలు, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తాను అని తెలిపారు.సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడిగా డాక్టర్ నర్ల సురేష్ ఇప్పటివరకు అనేక వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ ఈ గౌరవాన్ని అందించడం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి. ఉమా, చంద్రమోహన్, హరినాథ్ రావు, రమణారెడ్డి, శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మధిర మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

**-బీజేపీ అభ్యర్థులను గెలిపించండి...**
**-కొండపల్లి శ్రీధర్ రెడ్డి....**

**మధిర ఫిబ్రవరి9( మన వార్త):**12వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిలివేరు అనిత విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర నాయకులు పూర్వ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ ఇంచార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి



, ఎన్నికల మధిర ఇంచార్జి కపిలవాయి రవీందర్ , పూర్వ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,పట్టణ ఎన్నికల ప్రభారీ మందడపు సుబ్బారావు , అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు ,జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు,పాపట్ల రమేష్,రాము మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు నిన్న సాయంత్రం ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పట్టణాలు సమగ్ర అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో ఇవాళ తెలంగాణాలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్టణాలకు కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నా అభివృద్ధి నోచుకోవటం లేదు. కాబట్టి నరేంద్రమోడీ నాయకత్వం లో మున్సిపాలిటీ లు అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం. అవినీతిరహిత పాలన, ప్రజాసేవ లక్ష్యం గా బీజేపీ పనిచేస్తున్నది అని అన్నారు. మధిర మున్సిపాలిటీ లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి అని ప్రజలను వేడుకున్నారు. మార్పు కోరండి పట్టణ అభివృద్ధికి దోహదపడాలని ప్రజలకు తెలియజేసారు. 12వ వార్డు అభ్యర్థి గా చిలివేరు అనిత ని గెలిపించి వార్డు అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని ఓటర్స్ కు విజ్ఞప్తి చేశారు. పట్టణాలు సుందరీకరణ కేవలం బీజేపీ తోనే సాధ్యం.బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మధిర అభివృద్ధి జరుగుతుంది. అని రాష్ట్ర నాయకులు మధిర మున్సిపాలిటీ ఇంచార్జి కపిలవాయి రవీందర్ అన్నారు.ప్రజా సేవే మా లక్ష్యం.మీ బిడ్డగా అక్కగా చెల్లిగా ఆదరించండి.వార్డు లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కృష్ణ చేసి, నరేంద్ర మోడీ నాయకత్వం లో అనేక సంక్షేమ పథకాలు, మున్సిపాలిటీ అభివృద్ధి స్కిమ్స్ మన వార్డు కు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా చేస్తానని చిలివేరు అనిత ఓటర్స్ ను వేడుకున్నారు.

# తెలంగాణలో ప్రవేశించిన ధమ్మయాత్ర

**-దారి పొడవునా భిక్షువులకు సహకరించాలని విజ్ఞప్తి...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 9 (మన వార్త):** కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం వరకు కొనసాగే 3 వ ధమ్మ (పాద) యాత్ర సోమవారం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మాడ్గీ గ్రామ శివారు కు చేరుకుంది. యాత్రలో పాల్గొన్న థాయిలాండ్, భారత దేశ బౌద్ధ భిక్షువులకు, బౌద్ధ ప్రచారకులు గగన్ మాలిక్ లకు, ఉపాసకులకు గ్రామ సర్పంచ్ అర్షద్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం రాత్రికి బౌద్ధ భిక్షువులు అక్కడే



బస చేసేందుకు స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికి మార్గదర్శకాలు చూపిన తథాగత భగవాన్ గౌతమ బుద్ధుడు చూపిన మార్గాన్ని ప్రజలంతా ఆచరించి, దుఃఖమయ జీవితం నుండి విముక్తి పొందాలని కోరారు. ధమ్మయాత్ర కు థాయిలాండ్ నుండి వచ్చిన మాంక్ (బౌద్ధభిక్షువు) లు తమ వెంట తథాగత గౌతమ బుద్ధుని అస్థికలను తీసుకురావడం జరిగిందని, అట్టి అస్థికలను ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 2 వ తేదీన కలబుర్గి నుండి బయలు దేరిన ధమ్మ యాత్ర దారి మధ్య ఆయా ప్రాంతాలలో రాత్రికి బస చేస్తూ, ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడ్గీ గ్రామ పరిసరాలకు చేరుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు రాత్రికి ఇక్కడే నిద్రించి రేపు ఫిబ్రవరి 10 వ తేదీ ఉదయం ధమ్మ యాత్ర మొదలై జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో వెలసిన సారనాథ్ బుద్ధ విహార్ కు సాయంత్రం చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ధమ్మ యాత్ర కె కె రాజా ఫౌండేషన్ నిఘాలో కొనసాగుతుందని, ఆయా ప్రాంత స్థానికులు బౌద్ధ భిక్షువులకు ఆదరాభిమానాలతో స్వాగతం పలకాలని, దారిలో బౌద్ధ భిక్షువులు సేద తీరడానికి ఏర్పాటు చేయాలని గగన్ మాలిక్ విజ్ఞప్తి చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు...



**సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి రూ. 1,12,500- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒకరికి రూ.5,000- జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడినవాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డా వ్యక్తికి




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా, కేమ్మసరం విజయ్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో మోతాదుకు మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో,పోలీసులుఅతనిపై కేసు నమోదు చేసి నేడు న్యాయస్థానంలోహాజరుపరిచారు.కేసును విచారించిన న్యాయమూర్తి, నిందితుడికి 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూతీర్పువెలువరించారు. అనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్ నిమిత్తంజైలుకుతరలించారు.ఈ సందర్భంగా సిద్దిపేట్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,మాట్లాడుతూ.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పువాటిల్లుతుంది. రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు.

# ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండావినియోగించుకోవాలి..




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి.అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఫిబ్రవరి 11వ తేదీన జిల్లాలోనిహుస్నాబాద్, దుబ్బాక,చేర్యాల,గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల పోలింగ్ కు మరియు 13వ తేదీన ఓట్లలెక్కింపునకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 4 మున్సిపాలిటీలలో మొత్తం 72 వార్డులకు ఎన్నికలు జరగనుండగా 176 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 1069 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, మొత్తం 18 రూట్లను 22 మంది జోనల్ అధికారులను నియమించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని 31 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 31 మంది మైక్రో అబ్జర్వర్లను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.అన్నిమున్సిపాలిటీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు పోలింగ్ సిబ్బందికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని అన్నారు. 13వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపుకు గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 14 టేబుల్స్ మరియు మిగతా మూడు మున్సిపాలిటీలలో 7 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు ఈ ఎన్నికలలో జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో కలిపి మొత్తం 1 లక్ష 1 వేయు 85 మందిఓటర్లుకలరనివారందరూప్రశాంతంగా ఓటు హక్కునువినియోగించుకునేందుకు పోలీస్ శాఖ ద్వారా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 07:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనున్న జిల్లాలోని ఈ 4 మున్సిపాలిటీలలోని ఓటర్లంత తప్పకుండా తమ ఓటు హక్కును 100% వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...



**రామాయంపేట ఫిబ్రవరి 9 ( మన వార్త ప్రతినిధి )** ఈనెల 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామయంపేట మున్సిపల్ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు, ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రామాయపేట మున్సిపల్ పట్టణంలో సుమారు 13000 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని 12 వార్డులకు గాను 24 పోలి కేంద్రాలను, 10 లొకేషన్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, 150 మంది పోలింగ్ సిబ్బంది విధులలో పాల్గొంటున్నట్టు తెలిపారు, పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించామని వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ట్రై సైకిల్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారులు డీఎల్పిఓ సాయిబాబా, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, స్థానిక తహశీల్దార్ రజనీకుమారి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

# పౌల్ట్రీ ఫార్మ్ డీసీఎం దాణా వాహనాన్ని అడ్డుకున్న రైతులు ..



**బెజ్జంకి, ఫిబ్రవరి 9(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్, రావుల రాజేందర్ రెడ్డి రైతులతో కలిసి డిసిఎం వాహనాన్నీ అడ్డుకున్నారు . దేవక్కపల్లిలో మట్ట శ్రీకాంత్ రెడ్డి పౌల్ట్రీ ఫాం కి వాహనాలు నిరంతరం రవాణా జరగడంతో రోడ్డు పాడైపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నిసార్లు పౌల్ట్రీ ఫాం యజమానికి చెప్పినపట్టించుకోవడం లేదని,ఈ రోడ్డు గుండా ఓవర్ లోడ్ తో వాహనాల రావాణ వల్ల రోడ్డు పాడైపోతుందని, మట్టి పోపించిన తరువాతనే వాహనాలు నడపాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ రెడ్డి, బాపు రెడ్డి, తిరుపతి రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామయంపేట మున్సిపాలిటీనీ కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది...



**రామాయంపేట ఫిబ్రవరి 9 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా కోనసాగుతుంది రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను ఓట్లు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ నాగరాజు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని మున్సిపల్ పట్టణ ప్రజలంతా కూడా చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# కల్వకుర్తి ప్రజలు కాంగ్రెస్ పార్టీనిగెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు

**-సుభాష్ నగర్ కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు స్థలాలు లేని వారికి స్థలాలు కచ్చితంగా ఇప్పిస్తా...**
**-19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోఫి...**

**కల్వకుర్తి.ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి**కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ ఎన్నికలలో చివరి రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 19 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోఫిమీడియాతోమాట్లాడుతూపదిసంవత్సరాలు నుంచి 19వ వార్డు సుభాష్ నగర్



కాలనీలో కౌన్సిలర్ గామున్సిపల్ వైస్ చైర్మన్ గా కొనసాగిన గత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుభాష్ నగర్ కాలనీకి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో అన్ని సంక్షేమ పథకాలు పేద వాళ్లకు అందే విధంగా చూసిన అభ్యర్థి నేనని ఆ నమ్మకంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కౌన్సిలర్ గా అవకాశం ఇచ్చారని ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని,గత ప్రభుత్వ పాలకుల వలనే సుభాష్ నగర్ కాలనీ 19వ వార్డ్ అభివృద్ధికి నోచుకోలేదని సుభాష్ నగర్ కాలనీ వెనుకబడిందన్నారు.కాంగ్రెస్ పార్టీపార్టీలకఅతీతంగాసంక్షేమపథకాలుఅందిస్తున్నామని,ప్రజుల కష్టసుఖాల్లో తోడు ఉండే ఒక తమ్ముడిలా ఒక అన్నలా బిడ్డల కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ 19వ వార్డులో బలపరిచిన మహమ్మద్ షఫీ అనే నాకు భారీ మెజార్టీతోగెలిపించాలని. సుభాష్ నగర్ కాలనీలో చాలామంది నిరుపేదలు ఉన్నారని ఉండడానికి ఇల్లు కూడా లేదని ఇందిరమ్మ ఇల్లు చాలా వరకు విజయవంతమైందని 400 ఇండ్లు కొత్తగా రాబోతున్నాయని సుభాష్ నగర్ కాలనీ 19 వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం జరుగుతుందని అలాగే ఇంటి స్థలం లేని వారికి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం 72 గజాల స్థలం ఇస్తుందని ఈ రెండు మూడు నెలల్లో సమాచారం వస్తుందని ఇవన్నీ రావాలంటే సుభాష్ నగర్ కాలనీ 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఆయన అన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాలమైన సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరుమరిన్నివసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీసి దిద్దడానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణ రెడ్డి 75 కోట్ల భారీ నిధులు తెచ్చారని మన ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 వంట గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ చీరలు,తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోఫీ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రెహనా బేగం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ జి సత్యనారాయణ స్వామి జన్మదిన వేడుకలు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 09** :ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి శాలువాలు కప్పి డాక్టర్ జి సత్యనారాయణ స్వామి,కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నిండు నూరేళ్లు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు,

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ అంతరాయాలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలి..

**సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 9, మన వార్త ప్రతినిధి**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికలను జిల్లా ఎన్నికల అధికారినేతృత్వంలో అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా




ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లాలో ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీలలో 1 లక్ష 1వెయ్యి 85 మంది ఓటర్లు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మునిసిపాలిటీల వారీగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేశామని తెలిపారు. జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ 4 మున్సిపాలిటీలలో మొత్తం 72 వార్డులకు ఎన్నికలు జరగనుండగా 176 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 1069 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, మొత్తం 18 రూట్లను 22 మంది జోనల్ అధికారులను నియమించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని 31 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 31 మంది మైక్రో అబ్జర్వర్లను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నిమున్సిపాలిటీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధనరష్మీపెరుమాళ్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ప్రశాంతంగా ఓటు హక్కునువినియోగించుకునేందుకు పోలీస్ శాఖ ద్వారా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సారపాక వాసులకు రవీంద్ర భారతి లో అవార్డుల ప్రదానం



**బూర్గంపాడు,మనవార్త** :హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతి లో 2026 కు గాను రాష్ట్రం మొత్తం లో ఒక 20 మందిని ఎంపిక చేసి అవార్డులు ప్రధానం చెయడం జరిగింది. భూర్గంపాడు మండలం సారపాకకు చెందిన పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ కు సేవారత్న అవార్డు, దేవులపల్లి సాయి కిరణ్ శర్మకు జ్యోతిషరత్న అవార్డు, భద్రాచలంకు చెందిన కరకు ప్రసాద్ కు సాహసరత్న అవార్డులను ప్రకటించి, హైదరాబాద్ రవీంద్ర భారతి లోఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ 7 సంవత్సరాల నుండి మేము కార్యక్రమాలను చేస్తున్నాము అని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చెయ్యడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, మేము చేసే సేవలో నిజాయితీ ఉంది కాబట్టే మాకు ఈగౌరవం దక్కిందని, ఇప్పటి వరకు మమ్మల్ని ఎవరు గుర్తించలేదని, మేము చేసిన సేవలను గుర్తించి మాకు ఈ అవార్డులను ఇచ్చినటువంటి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారికి, కొంపల్లి సత్యనారాయణకి ధన్యవాదాలు తెలియజేశారు.

## మధిరను రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం నా సంకల్పం



**మధిర ఫిబ్రవరి9( మన వార్త):**మధిర సమగ్ర అభివృద్ధికి అవసరమైన అనేక పనులకు ఇప్పటికే అనుమతులు తీసుకువచ్చాం. ఆ పనులు నాణ్యతతో,ప్రణాళికాబద్ధంగా అమలు కావాలంటే మంచి పాలకవర్గం అవసరం. అందుకే కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల అనంతరం అన్ని వర్గాల ప్రముఖులతో రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేసి, వారి సూచనలతో పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇండస్ట్రియల్ పార్కులో స్థలాల కేటాయింపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకున్న నిర్ణయాలు. భారీ వరదల నివారణకు రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వంటి పనులతో మధిర భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నాం. మధిర ప్రజలు వరుసగా నాలుగు సార్లు నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళి,విద్యుత్ శాఖల మంత్రిగా ఉన్న ఈ అవకాశాన్ని మధిర అభివృద్ధికి వినియోగిద్దాం. మీ అమూల్యమైన ఓటుతో మధిర అభివృద్ధి రథాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్దాం.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి...

**నార్సింగి ఫిబ్రవరి 9 ( మన వార్త ప్రతినిధి)** చేపల వేటకు మిత్రులతో వెళ్ళిన వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన నార్సింగ్ మండల పరిధి శంఖాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది, స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం శంఖాపూర్ గ్రామానికి చెందిన బైకరి రమేష్ (26) తండ్రి కొమరయ్య, కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. రమేష్ సోమవారం ఉ. దాదాపు 11 గం లకు తన ఇద్దరు మిత్రులతో చేపల వేట కోసం శంఖాపూర్ లోని మైసమ్మ చెరువుకు వెళ్ళాడు. వేట సమయంలో దాదాపు 12 గం లకు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతయ్యాడు. రమేష్ తో వేటకు వెళ్ళిన వారు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ సృజన సిబ్బంది తో పాటు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయం తో రమేష్ కోసం చెరువులో వెతకడం ప్రారంభించారు. అలాగే రామాయంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారాన్ని అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు దాదాపు రెండు గంటలు శ్రమించిన అనంతరం రమేష్ మృత దేహాన్ని ఒడ్డుకు చేర్చారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.

## అల్వాల్లో అక్రమ నిర్మాణాల రాజకీయం



**-రోడ్ సెట్ బ్యాక్ మాయం టౌన్ ప్లానింగ్ నిద్రలో ఉందా?**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 9 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం యాదవ సంఘం ఎదురుగా ఉన్న ఒక భవన నిర్మాణం ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారం రేపుతుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎం సి జారీ చేసిన ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ప్రకారం అనుమతి తీసుకున్న నిర్మాణానికి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణానికి ఏ మాత్రం సంబంధం లేదు జిహెచ్ఎంసి బిల్డ్ నౌ విధానం కింద స్టిల్ ఫర్ పార్కింగ్ + రెండు అంతస్తులు ఇండివిజల్ రెసిడెన్షియల్ బిల్డింగ్ మాత్రమే అనుమతి తీసుకున్నప్పటికీ వాస్తవంగా స్టిల్ ఫ్లోర్లో పార్కింగ్ కు కేటాయించాల్సిన స్థలంలో కమర్షియల్ షట్టర్ ఏర్పాటు చెయ్యడం నిబంధనల పట్ల బహిరంగ సవాల్ గా మారింది స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు అడిగితే కాంగ్రెస్ నాయకుడి పేరు ఇక ఈ అక్రమ నిర్మాణం పై స్థానికులు ప్రశ్నిస్తే మాకు కాంగ్రెస్ నాయకుడి అండ ఉంది అంటూ బిల్డింగ్ యజమాని అనడంతో సంబంధిత అధికారులు కూడా ప్రశ్నించేందుకు వెనకడుగు వేస్తున్నారా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. రోడ్డుకు సెట్ బ్యాక్ ఎక్కడ నిబంధనలు ఎవరికోసం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు భవనం ప్రధాన రోడ్డుకు తప్పనిసరిగా ఉండవలసిన సెట్ బ్యాక్ ను పూర్తిగా ఉల్లగించి నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది దీంతో రోడ్డు వెడల్పు తగ్గిపోవడం ట్రాఫిక్ సమస్యలు ప్రమాదాలు మొక్కు పెరగడం ఖాయమని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పర్మిషన్లు రెసిడెన్షియల్ గ్రౌండ్లో కమర్షియల్. జిహెచ్ఎంసి జారీ చేసిన పత్రాలు ప్రకారం ఇది పూర్తిగా ఇండివిజువల్ రెసిడెన్షియల్ బిల్డింగ్ కాని గ్రౌండ్ లెవెల్ లో కమర్షియల్ స్టేటస్ పార్కింగ్ సౌకర్యం తొలగింపుల్లంగన చూస్తుంటే ఇది స్పష్టమైన అక్రమ నిర్మాణమే అని కాలనీవాసులు అంటున్నారు టౌన్ ప్లానింగ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఇలాంటి స్పష్టమైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు జిహెచ్ఎంసి ఎన్ఫోర్స్మెంట్ భాగం ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నేతల పేర్లు చెప్పగానే నిబంధనలు మారిపోతాయా ఉన్న ప్రశ్న అల్వాల్లో మారుమోగుతుంది. అక్రమంగా ఏర్పాటు చేసిన కమర్షియల్ షట్టర్ ను వెంటనే తొలగించాలి స్టిల్ ఫ్లోర్ లోని పార్కింగ్ స్థలాన్ని పునరుద్ధరించాలి రోడ్ సైడ్ బ్యాక్ ఉల్లంఘన పై హిమాలయ చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణానికి రాజకీయ అండదండలు ఇచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఇలాంటి అక్రమ నిర్మాణాలకు ఇప్పటికైనా చెక్కు పెట్టకపోతే అల్వాల్ పరిధిలో నిబంధనలు సామాన్యులకే నా అధికార పార్టీ నాయకులకు వర్తించదా అన్న అనుమానాలు ప్రజల్లో మరింత బలపడుతున్నాయి.

## భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతా



**-11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పోతరాజు మమత...**

**గజ్వేల్ ఫిబ్రవరి 9 మన వార్త ప్రతినిధి** సిద్దిపేటజిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపల్ లో 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పోతరాజు మమత రమేష్ అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా గజ్వేల్ ఆర్ అండర్ కాలనీ లక్ష్మాపూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుపైన ఓటు వేసి గెలిపిస్తే భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతా అని వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలను నమ్మించి మోసం చేసిందని వారు వాపోయారు, బిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి పార్టీ శ్రేణులు ముంపు గ్రామాల ప్రజలను మభ్యపెడుతున్నారని వారన్నారు. గెలిపిస్తే ఇంటింటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని వారన్నారు, ఈ కార్యక్రమం ముంపు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం...




**రామాయంపేట ఫిబ్రవరి 9 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యమని దేశం కోసం ధర్మం కోసం బిజెపి పోరాడుతుందని యువత రక్షణ బిజెపి లక్ష్యమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, బిజెపి నాయకులు పబ్బ సత్యనారాయణ గుప్తా అన్నారు. రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కోనసాగుతుంది, ఐదవ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా తన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆమెకు మద్దతుగా ర్యాలీలో పాల్గొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు, ఈ సందర్భంగా పబ్బ సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం బిజెపిని గెలిపించుకోవాలని బిజెపి గెలిస్తేనే రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో మున్సిపాలిటీ నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులలో బిజెపి అభ్యర్థులు గెలుపు ఖాయమని, బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు, రామాయంపేట మున్సిపాలిటీలో బిజెపి ఘనవిజయం సాధిస్తుందని యువతకు ఉపాధి కల్పనే గేయంగా పనిచేస్తామని నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే బిజెపి అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలలో రైసింగ్ స్టార్ అవార్డు పొందిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థి




**వేములవాడ ఫిబ్రవరి 09 (మన వార్త)**వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థినివి. భానుశ్రీహైదరాబాదులో జరిగిన విశ్వం ఎడ్యుకేషన్ వారి రాష్ట్ర స్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి రైసింగ్ స్టార్ అవార్డు పొంది సర్టిఫికెట్ గెలుచుకోవడం జరిగింది ఈ సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్ భానుశ్రీనిఅభినందించారు అలాగే కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి వెళ్లడంమాకుఎంతోసంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ చెందిన టీచర్స్ భానుశ్రీ ని అభినందించారు

## 2026 ఉత్తర తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో మెడల్స్, సర్టిఫికెట్స్ పొందిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు



**వేములవాడ ఫిబ్రవరి 09 (మన వార్త)** వేములవాడ లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆదివారం రోజున నిర్వహించిన 2026 ఉత్తర తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సర్టిఫికెట్స్ పొందడం జరిగింది. ఈ కరాటే ఛాంపియన్షిప్ లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా అభినందించారు ఇలాగే విద్యార్థిని విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఇంకా జీవితంలో మెడల్స్ సర్టిఫికెట్స్ పొందాలని స్కూల్ యాజమాన్యం కోరుకున్నది ఈ విద్యార్థిని విద్యార్థులను కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ టీచర్స్ అభినందించారు


## యోగ పోటీలో జమ్మికుంట విద్యార్థినికి ప్రథమ స్థానం..



**–పాఠశాల బృందం అభినందనల వెల్లువ...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన యోగాసన క్రీడలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జశ్వానిక ప్రథమ స్థానంలో గెలుపొందింది. సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థిని వినూత్న యోగాసనాలతో పలువురుని అబ్బుర పరిచి ప్రదమస్థానం కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ యోగాసనాలతో ఆయుష్షు ప్రమాణం పెంచుకోవచ్చని తెలిపారు.మానసిక ఉల్లాసాన్ని తగ్గించేందుకు, ఏకాగ్రతను పెంపొందించేందుకు యోగాసనాలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్ (పిడి) మాంకాళ ప్రేమలత ప్రోద్భలంతో విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షించదగిన విషయం అని అన్నారు. సాహసం తో కూడిన యోగాసనాలతో రాణిస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం గమనార్హమని చెప్పారు.ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది జశ్వాన్వి ని అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధికి సాకారం..




**–మంత్రి శ్రీధర్ బాబు...**

**ఈ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దు.**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడు నేతన్నలకు కూడా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఈ ప్రాంతంతో మంచి సంబంధాలు ఉన్నాయని, బీ ఆర్ ఎస్ హయాంలో విద్యుత్ సమస్యలు అనేక ప్రజా సమస్యల మీద ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు నిర్వహించామని గుర్తు చేశారు. అందులో కొన్ని ఇప్పుడు సంక్షేమ పథకాలుగా పురుడుపోసుకొని ప్రజలకు అందిస్తున్నామని,పదేళ్ల పాటు అరాచక దోపిడీ పాలనను బీఆర్ఎస్ నాయకులు కొనసాగించారని,దానికి విరుద్ధంగా సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను సాకారం చేస్తున్నామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం,సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేస్తున్నామని చెప్పారు.హుజూరాబాద్ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దని,సెంటిమెంట్ తో మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు.ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి టీవీలు,ఫోన్ లో తప్ప ప్రజలకు అందుబాటులో ఉండడని అతని వల్ల ఏం ఉపయోగంలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణవ్ నాయకత్వంలో ఈ ప్రాంతానికి అధిక నిధులు కేటాయిస్తామని,ఆ బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.హుజురాబాద్ లో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.వ్యాపారస్థులకు,నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,ఆరుకాల వీరేశలింగం,సాయిని రవి,సారంగపాణి,పొనగంటి మల్లయ్య,పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,30 వార్డుల నుండి పోటీ చేసే అభ్యర్థులు,సీనియర్ నాయకులు,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ. 7750/-



**జమ్మికుంట,ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారం రూ 7,750 పలికింది.41 వాహనాలలో 386 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 7,600, కనిష్ట ధర రూ. 6900 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు మార్కెట్ సెక్రెటరీ రాజా తెలిపారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి...

**–రామాయంపేట పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు....**

**–తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్...**



**రామాయంపేట ఫిబ్రవరి 9 (మన వార్త ప్రతినిధి)**ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. రామయంపేట పట్టణంలో బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఉద్దేశం ఏంటంటే ఓటర్లలో నమ్మకాన్ని , నిర్భయంగా ఓటు వేయడానికి , నిష్పక్షపాతంగా ఓటు వేయడానికి సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు వేసామని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వచ్చి ఓటు వేయాలని ప్రజలకు ఓటర్లకు భరోసా కలిగించడానికి మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని.మున్సిపాలిటీలో కొన్ని సమస్యాత్మకంగా ఉన్న వార్డులను గుర్తించి సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, క్యూ ఆర్ టి సిబ్బంది తో పాటు జిల్లా పోలీసుల తో కలిసి సుమారు 100 మందితో 12 వార్డులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు . ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఐదు వార్డులు సమస్యాత్మకంగా గుర్తించామని సంబంధిత వార్డులలో 150 మంది సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు

## మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగం రమేష్ గౌడ్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 9 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగం రమేష్ గౌడ్ సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ఈరోజు లాస్ట్ కావడంతో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో తోడుండే తన లాంటి వాడికి అండగా. ఉండాలని కోరారు తను ప్రజలకు పూర్తిస్థాయిలో సేవ చేయడానికి రాజకీయంలో ఉన్నానని తెలిపారు బీడీ కాలనీ ప్రజలకు మరియు మూడవ వార్డు ఉన్న ప్రజలకు ఏ కష్టం వచ్చినా మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి ఆశీర్వదించండి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

# సేవ్ తెలంగాణ ఓట్ ఫర్ బీజేపీ...

**– మున్సిపాలిటీ ఎన్నికల తీర్పు కాంగ్రెస్ కు కావాలి గుణపాఠం...**

**– కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది....**

**– కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత మాదే....**

**– పొరపాటు చేస్తే మళ్లీ ఐదేళ్లపాటు నరక యాతన తప్పదు...**

**– కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజప్తి...**

**కరీంనగర్:**మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్ అవినీతి, అరాచక పాలనకు చెంప పెట్టు కావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు ద్వారా అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. "సేవ్ తెలంగాణ...ఓట్ ఫర్ బీజేపీ"అనే బీజేపీ నినాదానికి అనుగుణంగా కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరారు. సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన విడుదల చేశారు. జరగబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల తీర్పు తెలంగాణలో మార్పుకు సంకేతం కావాలి. అవినీతి, అరాచకాలు, మోసపూరిత హామీలతో అడ్డగోలు పాలన చేస్తున్న కాంగ్రెస్ పాలకులకు చెంప పెట్టు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పాలనలో ఏం చేసారో, గెలిస్తే ఏం చేస్తారో చెప్పకుండా, తిట్ల దండకాలు, తప్పుడు హామీలు, కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను మోసపెట్టడానికి ప్రయత్నించారు. బీజేపీ మాత్రమే స్పష్టమైన ఎజెండాతో, స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణతో ఎన్నికల్లో పాల్గొంటోంది. కేంద్రం నుండి నిధులు వస్తున్నాయి. కార్పొరేషన్, మున్సిపాలిటీలల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్ర నిధులవల్లేనని గుర్తుంచుకోండి. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదు. ఇప్పుడు ప్రజల ముందున్న దారి ఒక్కటే. అవినీతిలో మునిగిన కాంగ్రెస్ పార్టీకి బలమైన హెచ్చరిక జారీ చేయాలి. తెలంగాణను దోచుకుతిన్న బీఆర్ఎస్ పార్టీని మళ్లీ మొలవకుండా బొందపెట్టాలి. ప్రజలారా.... తస్మాత్ జాగ్రత్త..! బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను నమ్మితే అధో:గతే. తెలంగాణ అభివృద్ధి కావాలంటే, మున్సిపాలిటీల్లో నిజమైన పాలన రావాలంటే, అవినీతి రహిత పరిపాలన కావాలంటే.. కమలం గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరుతున్నారు.

## 2 వా వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షైనజ్ సమీర్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ ఫిబ్రవరి 09, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ని రెండో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి షైనజ్ సమీర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గతంలో 2 వ వార్డు కౌన్సిలర్గా ఐదేళ్ల కాలంలో రెండేళ్లు కరోనా పోయిన మూడేళ్ల కాలంలోనే వార్డు మొత్తం కూడా అభివృద్ధి చేశాము మేము సిసి రోడ్ల పండ్లు 70% గతంలో కంప్లీట్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మిగిలిన 30% కూడా ఒక కోటి 20 లక్షల సాంక్షన్ చేపించుకొని పూర్తి చేశామని అన్నారు గతంలో దాదాపు మూడు కోట్ల రూపాయలతో 2 వ వార్డుని కంప్లీట్ గా అభివృద్ధి చేసుకున్నాను ఎందుకంటే గ తంలో మోరీల సమస్య కరెంటు సమస్య కావచ్చు రోడ్ల సమస్య స్తంభాలు కావచ్చు నేను ముందు ఉండి చేపించినాను 2 వ వార్డులో మీరు ఎక్కడికి వెళ్లి అడిగినా ఏ అర్ధరాత్రి ఫోన్ చేసినా నేను ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉన్నాను ఆ విషయం అందరికీ తెలుసు రాబోయే రోజుల్లో కూడా రెండో వార్డులో ప్రతి ఒక్క సమస్యను నా సమస్యగా భావించి పనిచేస్తాను. కానీ ఈరోజు అసలు మా ప్రాంతంతో సంబంధం లేని వ్యక్తులు మా కాలనీకి సంబంధం లేని వ్యక్తులు ఇక్కడ నివాసం ఉండని వ్యక్తులు బయటి ప్రాంతం నుంచి వచ్చి ఈరోజు ప్రతిపక్ష పార్టీల నుంచి అభ్యర్థులుగా నిలబడి ఈరోజు మా ఏదయితే ప్రాంతం గురించి తెలవకుండా ఇక్కడ ఏదో చేస్తాము ఏదో చేస్తాం మా ప్రాంత ప్రజలను మీరు మభ్యపెడతామని మీరు పగటి కలలు కంటున్నారు ఎవరు అవకాశం కోసం ఎవరైతే ఈరోజు డబ్బుల సంచులతో మాయమాటలతో పబ్లిక్ దగ్గరకు వస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన షైనజ్ సమీర్ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమ్యూనిటీ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, డిస్టిక్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ జమీల్, అనిల్, గౌడ్ ప్రవీణ్,, మహమ్మద్ అషు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో జనసేన విస్తృత పాదయాత్ర

**– 14వ వార్డు అభ్యర్థి స్వాతి సుధాకర్ ముదిరాజ్‌కు మద్దతు...**

**– గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని పిలుపు...**



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి 9 (మన వార్త ప్రతినిధి) :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జనసేన పార్టీ బలపరిచిన 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జంగం శ్రీమతి స్వాతి సుధాకర్ ముదిరాజ్ గారి మద్దతుగా జనసేన శ్రేణులు విస్తృతంగా పాదయాత్ర చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థికి మద్దతు పలకాలని వార్డు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, రాష్ట్ర వీర మహిళ కావ్యమండపాక పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి స్వాతి సుధాకర్ ముదిరాజ్‌కు కేటాయించిన సీరియల్ నంబర్ 3లోని గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు అల్లం శెట్టీ భాగ్యలక్ష్మి, ముంతాజ్, దాక్షాయిని, సృజన ప్రియా, శిరీష, ఘంటసాల శాంతి పాల్గొన్నారు. అలాగే పంజా వీర వెంకట బ్రాహ్మజీ, సుంకర సురేంద్ర, అమలకంటి శ్రీనివాస్, టీంపుల సంతోష్ కుమార్, మురార్ కార్ సాయికుమార్, బాకీ కనకరాజు, చుంచు నాగరాజు, ప్రేమ్ కుమార్, గణేష్, ఎల్. లోకేష్ తదితరులు ప్రచారంలో పాల్గొని జనసేన అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి జనసేన అభ్యర్థిని గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నిజామాబాద్ లో కాంగ్రెస్ మేయర్ అవసరం: మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, ఫిబ్రవరి 9(మన వార్త ప్రతినిధి) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్‌లో నిర్వహించిన ప్రచార సభలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ పోరులో మేయర్ పదవి కాంగ్రెస్ గెలవడం ఎందుకు అవసరమో ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కోరుకునే అసలైన అంశాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అరవింద్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని, ఆయన ఆస్తులపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఆస్తులపై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ఉన్న ఉద్యోగాలే పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దేశంలో సంపద పెరిగింది అంటే అది కేవలం అంబానీ, అదానీ లాంటి కొద్దిమందికేనని ఆరోపించారు. దేవుడి పేరును రాజకీయాలకు వాడుకోవడం సరికాదని, బీజేపీ ఈ విధానాన్ని విడిచిపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమమని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేయర్ గెలిస్తే నిజామాబాద్ అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే నిజామాబాద్ అభివృద్ధికి మరో రూ.1000 కోట్లు ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రెండో దశలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగుతుందని సీఎం హామీ ఇచ్చారని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ మేయర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఈ రెండు నెలలు దోమలతో జాగ్రత్త వ్యాధుల ముప్పు పెరిగే కాలం



**డెస్క్,** ఫిబ్రవరి, మార్చి నెలల్లో దోమల బెడద మరింత పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నవంబర్ నుంచి జనవరి వరకు దోమలు గుడ్లు పెట్టగా, ఇప్పుడు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగడంతో అవి పెద్ద సంఖ్యలో బయటకు వస్తున్నాయని తెలిపారు. వాతావరణంలో తేమ పెరగడం కూడా దోమల పెరుగుదలకు అనుకూలంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు. తెల్లవారుజాము, సాయంత్రం వేళల్లో ఎక్కువ ప్రమాదం దోమలు ముఖ్యంగా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో అత్యంత చురుగ్గా ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో బయట తిరిగే వారు, కిటికీలు తెరిచి ఉంచే ఇళ్లలో నివసించే వారు ఎక్కువగా దోమ కాటుకు గురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు దోమలు మరింతగా కుడతాయని, పిల్లలు, వృద్ధులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంటి పరిసరాల శుభ్రతే ప్రధాన రక్షణ దోమల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం అత్యంత ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పూల కుండీలు, ఖాళీ డబ్బాలు, టైర్లు, వాటర్ ట్యాంకుల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించాలని చెబుతున్నారు. కిటికీలు, తలుపులకు మెష్‌లు ఏర్పాటు చేయడం, రాత్రి సమయంలో దోమతెరలు ఉపయోగించడం ద్వారా దోమ కాటును తగ్గించవచ్చని పేర్కొంటున్నారు. – వ్యక్తిగత జాగ్రత్తలతోనే వ్యాధుల నివారణ దోమల బెడద ఎక్కువగా ఉన్న ఈ రెండు నెలల్లో వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. పూర్తిగా చేతులు, కాళ్లు కప్పే దుస్తులు ధరించడం, అవసరమైతే దోమల నివారణ క్రీములు ఉపయోగించడం మేలు చేస్తుందని చెబుతున్నారు. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తూ, ముందస్తు జాగ్రత్తలతోనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కూరలో వాడుతున్న ఆయిల్ రుచికంటే ఆరోగ్యం ముఖ్యమే




**డెస్క్**రోజువారీ వంటల్లో ఆయిల్ పాత్ర మన రోజువారీ భోజనంలో కూరలు, పప్పులు, వేపుళ్లు అన్నింటిలోనూ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తోంది. ఆయిల్ వంటకు రుచి, వాసన ఇచ్చే పదార్థం మాత్రమే కాదు; శరీరానికి అవసరమైన కొవ్వులను అందించే ప్రధాన ఆహార భాగమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆయిల్ వాడుతున్నాం, ఎంత మోతాదులో వాడుతున్నాం అన్నదే ఆరోగ్యాన్ని నిర్ణయించే అంశంగా మారుతోందని వారు స్పష్టం చేస్తున్నారు. కేవలం రుచి కోసం అధికంగా ఆయిల్ వాడటం భవిష్యత్తులో అనేక సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. అధిక ఆయిల్ వినియోగంతో వచ్చే ముప్పులు కూరల్లో అధికంగా ఆయిల్ వాడటం వల్ల శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల స్థూలకాయం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, ఫ్యాటి లివర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా రోజూ వేయించిన కూరలు, మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆయిల్ వాడకం ఆరోగ్యానికి మరింత హానికరమని చెబుతున్నారు. బయట హోటళ్లలో, ఫాస్ట్ ఫుడ్‌లలో ఉపయోగించే ఆయిల్‌పై మరింత జాగ్రత్త అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఎంత మోతాదు సరిపోతుంది? జాగ్రత్తలు ఏమిటి? రోజుకు ఒక వ్యక్తికి సగటున 3 నుంచి 4 టీ స్పూన్ల వరకు ఆయిల్ సరిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు. కూరల్లో ఆయిల్ పోసేటప్పుడు కొలిచే అలవాటు చేసుకోవడం మంచిదని చెబుతున్నారు. తక్కువ ఆయిల్‌తో వండే పద్ధతులు అలవాటు చేసుకోవడం, ఆవిరి పద్ధతిలో కూరలు చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు. మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆయిల్ వాడకూడదని, కాలిన ఆయిల్‌ను తప్పనిసరిగా పారేయాలని హెచ్చరిస్తున్నారు. కూరలో వాడే ఆయిల్ పరిమితంగా, సరైన రకంగా ఉంటే అదే ఆయిల్ మన ఆరోగ్యానికి మిత్రంగా మారుతుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఉప్పు అవసరమే కానీ మోతాదు మించితే ముప్పే



**డెస్క్,** రోజువారీ ఆహారంలో ఉప్పు పాత్ర ఉప్పు మన రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా ఉండే పదార్థం. వంటకు రుచి ఇవ్వడమే కాకుండా శరీరానికి అవసరమైన సోడియం, అయోడిన్ వంటి ఖనిజాలను అందించడంలో ఉప్పు కీలక పాత్ర పోషిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ద్రవాల సమతుల్యం, నరాల పనితీరు, కండరాల కదలికలకు ఉప్పు అవసరమని వారు పేర్కొంటున్నారు. అందుకే ఉప్పును పూర్తిగా మానేయడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అతిగా ఉప్పు తీసుకుంటే వచ్చే సమస్యలు అవసరానికి మించిన ఉప్పు వినియోగం అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే శరీరంలో నీరు నిల్వ ఉండటం, కాళ్ల వాపు, అలసట వంటి సమస్యలు కూడా ఉప్పు అధిక వినియోగంతో సంబంధం ఉందని పేర్కొంటున్నారు. పిల్లల్లో కూడా ఎక్కువ ఉప్పు అలవాటు అయితే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. రోజుకు ఎంత ఉప్పు సరిపోతుంది?ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు సుమారు 5 గ్రాముల వరకు మాత్రమే ఉప్పు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఒక చిన్న చెంచా ఉప్పుకు సమానమని వారు వివరించారు. అయితే మనం నేరుగా వంటలో వేసే ఉప్పుతో పాటు ప్యాకెట్ ఆహారం, పప్పడాలు, ఊరగాయలు, ఫాస్ట్ ఫుడ్‌ల ద్వారా కూడా అదనపు ఉప్పు శరీరంలోకి వెళ్తుందని గుర్తించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. సరైన ఎంపికలు, జాగ్రత్తలే ఆరోగ్య రక్షణ ఉప్పు వినియోగంలో అయోడిన్ కలిపిన ఉప్పును ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వంటలో ఉప్పును క్రమంగా తగ్గించుకోవడం, టేబుల్ సాల్ట్‌గా అదనంగా ఉప్పు వేసుకునే అలవాటు మానుకోవడం మేలు చేస్తుందని చెబుతున్నారు. తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా సహజంగా రుచి అలవాటు మారుతుందని నిపుణులు సూచిస్తున్నారు. సరైన మోతాదులో ఉప్పు తీసుకుంటే అది ఆరోగ్యానికి మిత్రంగా మారుతుందని, మోతాదు మించితే అదే శత్రువుగా మారుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## వ్యాయామం ఆరోగ్యమైన జీవితానికి బలమైన పునాది



**డెస్క్,** నేటి కాలంలో కూర్చునే జీవనం, మొబైల్□కంప్యూటర్ వినియోగం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రోజూ కొద్దిసేపైనా వ్యాయామం చేయడం తప్పనిసరి అని వారు సూచిస్తున్నారు. వ్యాయామం శరీరాన్ని చురుకుగా ఉంచడమే కాకుండా, రోజువారీ పనులను ఉత్సాహంగా చేయడానికి కావలసిన శక్తిని అందిస్తుందని పేర్కొంటున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మందులకన్నా ముందుగా వ్యాయామం అలవాటు చేసుకోవాలని నిపుణుల అభిప్రాయం. శారీరక ఆరోగ్యంపై వ్యాయామ ప్రభావం వ్యాయామం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుందని, రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. కండరాలు బలపడటం, ఎముకల సాంద్రత పెరగడం, శరీర బరువు నియంత్రణలో ఉండటం వంటి లాభాలు వ్యాయామం ద్వారా లభిస్తాయని సూచిస్తున్నారు. షుగర్, రక్తపోటు, స్థూలకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. రోజూ నడక, సైక్లింగ్, యోగాసనాలు వంటి సాధారణ వ్యాయామాలు కూడా శరీర ఆరోగ్యానికి చాలనని నిపుణులు అంటున్నారు. మనసుకు ప్రశాంతత, ఒత్తిడి తగ్గుదల వ్యాయామం కేవలం శరీరానికే కాదు, మనసుకూ మేలు చేస్తుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేసే సమయంలో శరీరంలో హ్యాపీ హార్మోన్లు విడుదలై ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని పేర్కొంటున్నారు. రోజూ వ్యాయామం చేసే వారిలో నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని, చిరాకు తగ్గుతుందని చెబుతున్నారు. చదువు, ఉద్యోగ ఒత్తిడితో బాధపడే వారికి వ్యాయామం సహజ చికిత్సగా మారుతుందని నిపుణుల అభిప్రాయం. ఎంత వ్యాయామం చేయాలి? ఎలా మొదలుపెట్టాలి? ప్రతి వ్యక్తి రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే ఒక్కసారిగా ఎక్కువ చేయకుండా, నడకతో ప్రారంభించి క్రమంగా వ్యాయామాన్ని పెంచుకోవడం మంచిదని చెబుతున్నారు. వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి వ్యాయామ రకాన్ని ఎంచుకోవాలని, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. క్రమశిక్షణతో వ్యాయామాన్ని జీవన భాగంగా మార్చుకుంటే మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పెరిగిన బంగారం, వెండి ధరలు హైదరాబాద్‌లో తులం బంగారం 160000



**హైదరాబాద్** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో ఈ రోజు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 160000కి చేరుకోగా, కిలో వెండి ధర 270000 వద్ద ట్రేడవుతోంది. ఇటీవల భారీగా పడిపోయిన ధరలు ఇప్పుడు కొంత మేర కోలుకోవడంతో కొనుగోలుదారులు మళ్లీ మార్కెట్ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా కనిష్ఠ స్థాయిల వద్ద పెట్టుబడిదారులు కొనుగోళ్లకు ముందుకు రావడంతో ధరలకు మద్దతు లభిస్తున్నట్లు బులియన్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల బంగారం ధరలు 180000 స్థాయిల నుంచి గణనీయంగా పతనమయ్యాయి. వెండి ధర అయితే దాదాపు సగం వరకు తగ్గడంతో కొనుగోలు దారులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ విలువ బలహీనపడటం కూడా బంగారం, వెండి ధరలు తిరిగి పెరగడానికి కారణంగా మారిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో గ్లోబల్‌గా డిమాండ్ పెరిగింది.ఫ్యూచర్ మార్కెట్‌లో కూడా బంగారం, వెండి ధరలు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ దాదాపు 11000 పెరిగి 261745 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారు 2000 పెరిగి 157540కి చేరింది. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర 5000 మార్కును దాటడం కూడా దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది.రాబోయే రోజుల్లో అమెరికా ఉద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ డేటా విడుదల కానున్న నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో మరింత ఒడిదొడుకులు కనిపించే అవకాశముందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో డిమాండ్ పెరిగితే ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

## మరో సంచలనానికి రెడీ అవుతున్న రిలయన్స్...




**ముంబై** రిలయన్స్ సంస్థ ఏ రంగంలో అడుగు పెట్టినా అది సెన్సేషన్‌గా మారుతోంది. ఇండియాలో సామాన్యుడి చెంతకు మొబైల్ ఫోన్లు, చవక డేటా సేవలను తీసుకొచ్చిన ఘనత రిలయన్స్ జియోకే దక్కింది. టెలికాం రంగంలో దూసుకుపోతూ దేశవ్యాప్తంగా భారీ యూజర్ బేస్‌ను సంపాదించిన జియో ఇప్పుడు గృహ విద్యుత్ అవసరాల కోసం మరో కొత్త రంగంలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతోంది.తాజాగా రిలయన్స్ జియో స్మార్ట్ ఇన్వర్టర్ హోమ్ సిస్టం, సోలార్ ప్యానల్ సొల్యూషన్స్ పేరుతో కొత్తగా ఇన్వర్టర్లను మార్కెట్‌లోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తరచూ ఎదురవుతుండటంతో, ముఖ్యంగా వేసవి కాలంలో ఇళ్లకు నిరంతర విద్యుత్ సరఫరా పెద్ద సమస్యగా మారుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులే లక్ష్యంగా జియో స్మార్ట్ ఇన్వర్టర్లను తీసుకురావాలని రిలయన్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న ఇన్వర్టర్ల ధరలు సుమారు 20000 వరకు ఉంటున్నాయి. అయితే జియో బ్రాండ్ కింద రాబోయే స్మార్ట్ ఇన్వర్టర్ల ధరలు సామాన్య వినియోగదారుడికి అందుబాటులో ఉండేలా 5000 నుంచి 9000 మధ్య ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చవక ధరలతో పాటు స్మార్ట్ ఫీచర్లు, మొబైల్ యాప్ ద్వారా మానిటరింగ్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉండవచ్చని టెక్ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఇప్పటికే టెలికాం, డిజిటల్ సేవల్లో తనదైన మార్కెట్‌ను ఏర్పరచుకున్న జియో, ఇన్వర్టర్ మరియు సోలార్ రంగాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ధరల యుద్ధం మొదలయ్యే అవకాశం ఉందని వ్యాపార నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా, జియో స్మార్ట్ ఇన్వర్టర్లు మార్కెట్‌లోకి వస్తే సాధారణ వినియోగదారులకు చవకగా నాణ్యమైన విద్యుత్ బ్యాకప్ సొల్యూషన్స్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి

## పీఎఫ్ డబ్బులు ఇక యూపీఐతోనే ఏప్రిల్ నుంచి కొత్త సేవలు!

**న్యూఢిల్లీ** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేసే దిశగా కీలక అడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూపీఐ ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకునే సౌకర్యం పొందనున్నారు. ఇప్పటివరకు పీఎఫ్ డబ్బుల కోసం దరఖాస్తు చేసి కొన్ని రోజులు వేచి చూడాల్సి వచ్చేది. ఇకపై కొత్త విధానంతో ఈ ప్రక్రియ మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.ఈపీఎఫ్ఓ మూడు పాయింట్ సున్నా అప్‌గ్రేడ్‌లో భాగంగా ఈ డిజిటల్ వ్యవస్థను అమలు చేయనున్నారు. కొత్త ఆటో సెటిల్‌మెంట్ విధానంతో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారమై, డబ్బు నేరుగా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో జమ కానుంది. ఇప్పటికే ఆటో సెటిల్‌మెంట్ పరిమితిని ఒక లక్ష నుంచి ఐదు లక్షలకు పెంచిన నేపథ్యంలో ఈ సేవ మరింత ప్రయోజనకరంగా మారనుంది. ప్రతి ఏడాది కోట్ల సంఖ్యలో క్లెయిమ్‌లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారం తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.కొత్త యాప్ ద్వారా యూపీఐ పిన్ ఉపయోగించి పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని నేరుగా బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకునే అవకాశం కలుగుతుంది. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసర అవసరాల కోసం ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా 25000 వరకు విత్‌డ్రా చేసుకునే విధంగా పరిమితి ప్రతిపాదించారు. పదవీ విరమణ భద్రత దృష్ట్యా మొత్తం బ్యాలెన్స్‌లో కనీసం పావు వంతు మొత్తాన్ని లాక్ చేసి ఉంచే విధానం అమల్లో ఉంటుంది.ప్రస్తుతం కార్మిక, ఉపాధి శాఖ వంద డమ్మీ ఖాతాలతో ఈ యాప్‌పై ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. సాంకేతిక లోపాలు లేకుండా అన్ని సేవలు సజావుగా పనిచేస్తున్నాయా అనే అంశాలను పరిశీలించిన తర్వాతే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. యూపీఐ ద్వారా విత్‌డ్రా ప్రధాన సౌకర్యంగా మారినప్పటికీ, పాత సభ్యుల పోర్టల్, ఉమాంగ్ యాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లు ఇతర సేవల కోసం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే పీఎఫ్ ఖాతాదారులకు డబ్బుల ఉపసంహరణ మరింత సులభం, వేగవంతం అవుతుందని భావిస్తున్నారు.

## ఎస్‌బీఐ యోనో యూజర్లకు అలర్ట్!




**ముంబై** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు కీలక హెచ్చరిక జారీ చేసింది. కోట్లాది మంది వినియోగదారులు ఉపయోగిస్తున్న ఎస్‌బీఐ యోనో యాప్‌ను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని బ్యాంక్ తెలిపింది. వాట్సాప్ ద్వారా నకిలీ సందేశాలు పంపిస్తూ ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు దొంగిలించి అకౌంట్ల నుంచి డబ్బు మాయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అప్రమత్తం చేసింది.ఇటీవల ఆధార్ అప్‌డేట్ చేయకపోతే ఎస్‌బీఐ యోనో ఖాతా బ్లాక్ అవుతుందని హెచ్చరిస్తూ కస్టమర్లకు నకిలీ మెసేజ్‌లు వస్తున్నాయని బ్యాంక్ వెల్లడించింది. ఈ సందేశాల్లో ఎస్‌బీఐ లోగోతో పాటు అధికారిక ఆధార్ అప్‌డేట్ యాప్ అంటూ ఒక ఫైల్‌ను పంపించి, కేవైసీ పూర్తి చేయాలని సూచిస్తున్నారని తెలిపింది.ఈ తరహా సందేశాలు పూర్తిగా నకిలీవని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ ఎప్పటికీ ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కస్టమర్లను కోరదని పేర్కొంది. అలాంటి ఫైల్‌ను డౌన్‌లోడ్ చేస్తే మొబైల్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ అయ్యి, బ్యాంక్ అకౌంట్ వివరాలు దొంగిలించే ప్రమాదం ఉందని హెచ్చరించింది.ఇలాంటి సందేశాలు వచ్చిన వెంటనే వాటిని పట్టించుకోకుండా డిలీట్ చేయాలని, సంబంధిత నంబర్‌ను బ్లాక్ చేయాలని సూచించింది. అలాగే ఘటనను బ్యాంక్ అధికారులకు వెంటనే తెలియజేయాలని తెలిపింది. అనుకోకుండా ఫైల్ డౌన్‌లోడ్ చేసి డబ్బు నష్టం జరిగితే, సైబర్ మోసం హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని ఎస్‌బీఐ పేర్కొంది.

